"యస్యనాస్తి స్వయంప్రజ్ఞా శాస్త్రం తస్య కరోతికిం" అనునట్లు, యేవిషయమందుగాని స్వయంప్రజ్ఞ యుండవలయును. అది లేనప్పుడు శాస్త్రమేమి చేయును? కర్మము (1) సర్వహితము (2) సర్వాహితము (3) హితాహితము అని మూడువిధములు గలవు. ఏపనియు సర్వహితముగాగాని, సర్వజనులకు నహితముగాగాని, యుండదు. గాన హితాహితమాచరణ యోగ్యమైనది. అనగా సమయానుసారము ప్రవర్తింప వలయునని సిద్ధాంతము.

ఇప్పుడు పునర్వివాహ పక్షమొకటియు, తద్విరోధ పక్షమొకటియు, బాల్యవివాహ పక్షము మరియొకటియు, ప్రౌఢావివాహ పక్షము వేరొకటియు నీలాగుననేక పక్షములేర్పడి యున్నవి. పునర్వివాహ పక్షమువారితో మీపని సమీచీనమ్మనవలెను; తద్విరోధులతో, పునర్వివాహము చేసికొనిన వారొక ప్రత్యేక తెగగా నుండవలయు ననవలెను. బాల్యవివాహ పక్షమువారికి "అష్టవర్షా భవేద్గౌరీ" త్యాది యుక్తులున్నవిగదా? మరియు హేమాద్రి స్మృతి ప్రమాణములును గలవు. ప్రౌఢ వివాహముల విషయముల నేమియు చెప్పక తలలూచు చుండవలయును. ఏలనగా నికమీదెప్పుడో- యేకాలములోనో- అబ్బునో- యబ్బదో నిశ్చయము [illegible]ని, భోజనము చేయుటకు విస్తరి వేసి కూర్చుండబెట్టిన విధమున, బాల్యవివాహములు చేయుటచే మన కెక్కువ లాభములున్నవి. మనమిట్లు హితాహిత

ముగ ప్రవర్తించుట వలన, యన్నిటియందును మనవురా
హితము జెరుగుచుండును. లేకున్న మనకు కొన్నిచోట్ల యన
ర్థానము సంభవింప వచ్చును. ఐహిక ప్రయోజనమ్మందు,
మనదృష్టి యుంచవలయును. కాలగతి మనకు సంపూర్ణ స
హాయము చేయగలదు. "యుగేయుగే ధర్మపాదః క్రమే
ణా నేనహీయతే," యని యున్నదిగాని " అవశ్యా క్రియ
మాణస్య కర్మణో దృశ్యతే ఫలం" అనునట్లు ప్రయత్నము
కార్యసిద్ధికి హేతువుగా నుండును.

"పరాన్నం దుర్లభంలోకే శరీరాణి పునఃపునః"
జీవునకు శరీరములు పలుమారు లభించునుగాని, పరాన్న
ములభించుట దుస్తరము. గాన మనమందరిని మెప్పించవల
యును. ఇప్పుడు వేదోక్త బ్రాహ్మణత్వము నశించినందుల
నందరును మేము బ్రాహ్మణులము మేము బ్రాహ్మణుల
మని వాదులాడుట సంభవించినది. గావున, కంసాలుల వద్ద
కు బోయి మా-మీరు విశ్వబ్రాహ్మణులనియు, లింగధారులను
వీరశైవ బ్రాహ్మణులనియు, కొస్త్వలను కేరళ బ్రాహ్మణు
లనియు, బోయలను వాల్మీక బ్రాహ్మణులనియు, సాలెల
ను దేవాంగ బ్రాహ్మణులనియు, కుంభకారులను, గు
బ్రాహ్మణులనియు, నటులను నంది బ్రాహ్మణులనియు, వి
టులను వాత్స్యాయన బ్రాహ్మణులనియు, సాతానులను స
నాతన బ్రాహ్మణులనియు, గొల్లలను యాదవ బ్రాహ్మణుల

నియు, ధర్మబలను పారమార్థిక బ్రాహ్మణులనియు, శాస్త్రులను సర్వశుద్ధ బ్రాహ్మణులనియు, పాముకి వారిని పౌరుష బ్రాహ్మణులనియు, బుడుబుడుక్కలవారిని డమరుక బ్రాహ్మణులనియు, మాలమాదిగలను మాతంగ బ్రాహ్మణులనియు, మంగలులను మంగళ బ్రాహ్మణులనియు, మహావైదీయులను, మాధవ బ్రాహ్మణులనియు, క్రైస్తవులను యశస్వీ బ్రాహ్మణులనియు, చెప్పి యొప్పించ వలయును. మనము దేవబ్రాహ్మణులమని చెప్పవలయును. గుణకర్మ స్వభావయుక్తముగా గాని యీలాటి బ్రాహ్మణత్వము వలన, పరస్పర కలహములు కలుగుచుండును. మనకు ‘‘సర్వం బ్రహ్మమయం జగత్’’ అను వాక్యమున్నదేకదా?

సత్యాసత్య వివేకముగల సభ్యజనులతో ద్వేషము కలిగినను, మనకేమియు హాని లేదు. మూర్ఖులతో శత్రుత్వము కలిగించుకొన్న తప్పక ముప్పువచ్చును. గనుక మెలకువగ వర్తింపవలయును. మూర్ఖులను సులభముగ వంచింపవచ్చును. నీతిశాస్త్రమందును బహుజనవిరోధము కూడదని వ్రాయబడియున్నది. బహుజనులు మూఢులుగా నున్నవారు; గనుక వారితో ద్వేషముండరాదు. అద్వైతులకును మతకును ద్వేషము స్వభావమై యున్నది. వైధ ఒకదే యుపాయముచేతనైన జయించుట కర్తవ్యము

గనుక వారిలో ప్రముఖులను మనవారు విధము [illegible]
యు, కొట్టించియు, హత్యలు గావించియు కడతేర్చియున్న
వారు. కాలమహిమయో, గాక, మర్మమోగాని తోచదు;
ఆత్యులిప్పుడు ద్విగుణముగా దేశ దేశాంతరములలో నెల్ల
వ్యాపించి యున్నవారు. ॥ చక్షుషా మనసా వాచా కర్మ
ణాచ చతుర్విధమ్। ప్రసాదయతి యో లోకం తం లోకోను
ప్రసీదతి,, యన్నట్లు, వారియొక్క యనాథ రక్షణశాలలు
వితంతు శరణాలయములు, గోరక్షణసంఘములు, గురుకు
లములు, పాఠశాలలు, సర్వకళాశాలలు, పుస్తకశాలలు,
ముద్రా యంత్రములు, ధర్మోపదేశకులు, వర్తమానపత్రి
కలు, పండిత పరిషత్తులు మొదలైనవాని జూచి, లోకులు
వారి నాదరించు చున్నారు. వారిప్రాబల్య మచ్చటచ్చట
హెచ్చగుచున్నది. కొంతకాలమునకు మనమార్య వేషము
లను ధరింపవలసి వచ్చును. అనగా మన మెల్లప్పుడును ఆర్య
ధర్మ వృక్షమునకు వేరుపురుగులై పనిచేయుచుండ వలయు
ను.

మనలో నిప్పుడు నారదావతారములు కై[illegible]
లయును. నారదులొక్కరుగాక యనేకులగుదురని [illegible]
తు రో! మనపూర్వులా లోపమును సరిచేసియున్నారు.
శఠగోపుని వైష్ణవ మతమును ప్రతిపాదించి శైవమతమును
ఖండించి పంచరాత్ర గ్రంథములు రచించిన నారదులో

క్కరుఁడు, పూర్వము శాపకారణమున స్త్రీయై తాలధ్వజుని వివాహమాడిన మఱియొక నారదులును, శ్రీమన్మహావిష్ణువు అవతారమెత్తిన నారదులు మఱియొక్కరుఁడు, శూద్రీపుత్రుఁడగు వేరొక నారదుఁడును, బ్రహ్మపుత్రుఁడగు నొకనారదుఁడును యిట్లు నారదావతారము లెన్నియోగలవు. దీనిని నమ్మదురాయని మఱల శంకింతురేమో! మైత్రేయమహాఋషి, కృష్ణకుమారిగా నవతరించి అనిబెసంటుగారి నాశ్రయించినట్లు మనవారు నమ్ముచుండలేదా?

జీవునియొక్క జ్ఞానము స్వాభావికమనియు నైమిత్తికమనియు రెండు విధములు. అగ్నిలోని దాహక గుణము స్వాభావికము. ఈనిజధర్మమెప్పటికిని స్థిరమైనది. సంయోగ కారణము వలన జలమందును దహనశక్తి కలుగుచున్నది. గాని యది నైమిత్తికము. వియోగమందది నశించుచున్నది. మనుష్యునకు ''తానున్నాడను'', యనునది స్వాభావికజ్ఞానము. ఇది దేశ, కాల, వస్తువుల మూటిసంబంధము [illegible] చక్షురాదీంద్రియముల ద్వారా తెలియబడునది నైమిత్తిక జ్ఞానము. ఇది పైమూటిసంబంధసంస్కారాది కారణముల వలన నుత్పత్తి యగుచున్నది. పూర్వజన్మ జ్ఞానము నైమిత్తికమైనది. ఈజ్ఞానమెవరికి కారణాంతరములవలన గలుగునో, వారికి దివ్యజ్ఞానులని పేరు. మనసో

దరులగు థియాసాఫికల్ సొసైటీవారు తమ పేరు సార్థకముగ నుండవలెనని యవతారపురుషులను భూలోకములో వ్యాపింప జేయుచున్నారు.

దెబ్బలు తిన్ననూ చింతలేదు రామ దర్శనమాయెనను కథను విన్నారు కదా? ఒక రామభక్తుడు, తనకు రామదర్శనము చేయింపవలెనని తన గురువును ప్రార్థించెను. గురువు వానితో ప్రతిదిన ముదయము నాలుగు గంటలప్పుడొక రావిచెట్టునకు చెంబెడు నీటిని పోయుచుండుము ఆంజనేయుడు ప్రత్యక్షమై రాములను జూపునని యుపదేశించెను. గురువు చెప్పిన చొప్పున శిష్యుడు చేయ మొదలు పెట్టెను. పుష్యమాసము నందొక దినమున నొక పరగ్రామపు ముసలివాడా రేయి, ప్రయాణమై వచ్చి, నాలుగు గంటల వేళ యాచెట్టు మొదటిలో మలవిసర్జనము చేయుచుండెను. వాడుక ప్రకార మా రామభక్తుడు నీరు పోయుటకు వచ్చి చీకటిలో చూడజాలక చల్లని నీటిని యా ముసలివాని నెత్తిన కుమ్మరించెను. ముసలివాడు తదరి బెదరి గడగడ వణకుచు నిలుచుండగా భక్తుడాతనిని, హనుమానుండని భావించి, యతని పాదములకు సాష్టాంగపడి, రాముని దర్శనము గావింప వలయు[illegible]నెను. [illegible] [illegible] యాదారిని నలుగురు [illegible] గుఱ్ఱములనెక్కి పోవుచుండగా, [illegible], [illegible] రాముని

దించి, వారిని భక్తునికిఁ జూపి, ‹‹అదుగో రాము లక్ష్మణా భ రత శత్రుఘ్నులు పల్లకులు వెళ్లుచున్నారు. ఓయమ్మా, నిదు స్వ రాను తప్పించుకొనెను. భక్తుఁడు, శిపాయిల శబ్దముగ వచ్చి ప్రార్థించుచు నేలపడబడి, వారి యాత్రకు భంగము చేసెను. వారప్పుడు కోపముతో నాలుగు ఛడీ దెబ్బలను స మర్పించి, గుఱ్ఱములను దౌడాయించిరి. వారలు వెళ్ళిన త రువాత భక్తుఁడు - అంతరి తోడను ‹‹ దెబ్బలు తిన్ననూ చింత లేదు; రామదర్శన మాయెను,, యని చెప్పుకొను చుండెను. మన దేశమంతట్టి తిక్క శిరస్సు పిట్టలు చేరి ‹‹ధి యాసఫిస్టులను నామాంతరమున, తమదివ్యమైన యజ్ఞాన మును జూచి లోకులు నవ్వుచుండినను మేము దివ్యజ్ఞానుల మని తిరుగుచున్నారు. ఇట్టివారు ఉన్నంతవరకు మన కేమియు నష్టము లేదు

మొన్న మన యనంత మండలములో కల్యాణ ప్ర దేశమునను కొన్ని యశ్వర్థ వేప వృక్షముల వివాహము జ రిగినప్పుడు నూరుల కొలది సభలో, రాగి చెట్టు వేప చెట్ల వి వాహములో, కన్యాదాన సంకల్పమిట్లు చెప్పినాడను. ‹‹ఓం విష్ణు విష్ణు విష్ణుః- ఆద్యాబ్రహ్మణ్య తృతీయ పరిహారార్థే- ప్రిస్తాను మన్వంతరే- శ్వేతాంగ వరాహకల్పే- క్రిస్తు శకాబ్దే- ఏకవింశత్యుత్తర ద్వాదశ వత్సరే- దశము వర మాసే- జాతీయపక్షే- తిథి వికసిత [illegible]- [illegible]

రూపాం- కలావత్యాది విభూషితాం- అత్రిమహాకృత్రమాత్రే గోత్రోద్భవాం- కోకిలదాసీ సహిత నింబవర్యాంకపాల్యాం- వృక్షరూపాం- అచ్యుత గోత్రోత్పన్నాయ- అశ్వత్థకర్తృణే వరాయామహాం- సంప్రదదే,, ఇట్లు చెప్పి సభవారి నందరిని మెప్పించినాను. ఆ వివాహములో నైవుపరిదలు సంగ్రహించినాడను. చూడుడు ! మనుష్య వివాహములలో నింతలాభమున్నదా ? సభ్యులారా ! ఏమనుకుంటిరి ? యాచకుహకన్త్ర జంతువుల నోలాడించిన నట్లాడుదు సుమా ?

పూర్వము పాంచాల రాజగు రణజితసింహుఁడు కాబూలు కాంధారములపై దండెత్తినప్పుడు, సైన్యమునకు రావలసిన యాహారము శత్రువుల వలన నడ్డగింపఁ బడెను. ఇప్పుడేమి చేయవలయునని మాతండ్రియొక్క- ప్రపితామహులగు రాజపురోహితులగు నన్నాచలశర్మగారితో రాజు యోచించగా- వారు తత్క్షణమే సైన్యమున కాజ్ఞయిప్పించి మహమ్మదీయ సైన్యములో సిద్ధపరచి యుంచిన యాహారములను లూటీచేయించి తెప్పించి రాశిపోయించి, పందిమొద్దులను కొన్నిటిని సంగ్రహించి యాహారరాశికి చతుర్దిక్కులనునిచి కల్పిత మంత్రములతో నీటిని ప్రోక్షించి, ఇందుకు దోషములేదు భుజించుడని తాను మొదట చూడ్క బళములను దిగమ్రింగి, హిందూ సైన్యమునకుఁ బంచి పెట్టించెను. అప్పుడు రాజు మిగుల సంతోషించి బహుమా

నించెను. గనుక "ఇందుకు దోషములేదు" అన్న శాస్త్రిము మనకు అష్టాక్షరి మంత్రమని తలంచుడు.

ప్రత్యక్షముగ • జూడుడు ! ' సమానాచారములు గలవారు. పరస్పరము నీటిని పుచ్చుకొని త్రాగరు. గాని మహమ్మదీయ క్రైస్తవాదులచే చేయబడిన, మంచుగడ్డను, అరఖును, అందరు సేవించుచున్నారు; మఱియు పాలు మజ్జిగలో గలసిన నీటికిని, కొళాయి నీటికిని, రైలుమార్గముగ వచ్చిన కాశీ రామేశ్వరాది తీర్థ జలమునకును భేదమెంచక పుచ్చుకొందురు. కారణమేమి? ఇది "ఇందుకు ద్దోషములే" దను అష్టాక్షరి మంత్రి ప్రభావమే.

మానవ జాతిలో చేరిన మాల మాదిగల నంటరాదందురు. వారిని యంటిముట్టెడు మహమ్మదీయులు మన యండ్లలో దూరి యనేక పనులు చేయనిచ్చెదరు; క్రియిస్తవ పాఠశాలల యందీ భేదమ్ములేదు; బజారులలోను వీథులలోను మాత్రము గలదు; మరియు పంచముల వలన ముట్టబడిన పశ్వాదుల నంటవచ్చునన్న; ఘానిపాలు ద్రావ వచ్చును; ఇందుకు దోషము లేదను శాస్త్రిమంత పని జేసినదో చూచితిరా ?

సమాచార గుణకర్మ స్వభావాదులు గల ద్విజులో కలిసి కొందరు భుజింపరుగాని, మహమ్మదీయ పంచమాదులు

వండి చెప్పిన బెల్లము, బిస్కత్తులు, హల్వా, దూదుపేడ, మి ఠాయాదులును, అటుకులు, చిటుకులు మొదలగు వానినెల్లఁ దినవచ్చును. ఓహో! ఇందుకు దోషములేదను శృతి మానవ బుద్ధిని హరించి వేసినదిగదా?

సమానాచార వ్యవహారములు గల కులముల వారు పరస్పరము సంబంధ బాంధవ్యములు చేసికొనఁ గూడదు గాని, యెంతటి నీచాతి నీచజాతి కులట స్త్రీ లైనను, పురుషులైనను, వ్యభిచరించ వచ్చును. దీనికి ప్రమాణము “ఇందుకు దోషములేద” ను వేదవాణియే.

*వితంతువులు వివాహమాడి సంతానములఁ బడయ రాదు గాని వ్యభిచరించి గర్భములు దించుకొనుచు పిల్లల జంపవచ్చును; కులము చెడదు; దోషము లేదు. వింటిరా? మీ రెంత కాలము తమ గొంతులు బగులునట్లుపన్యసించినను, యెందరెన్ని నాళ్లు తమ కలములు నమసి పోవునట్లు వ్రాసివ్రాసి వేసారినను, యెందరు దేశభక్తులు మేజాబల్లలు బద్దలగునట్లు గుద్దుచు నిందించి ఘోషించినను, యీ దేవతను జయింప గలరా? భర్తృహరి యను మహానుభావుఁడు, ఓ మౌఢ్యపిశాచమా! నీకు నమస్కారమని తొట్రుంగపడి వెడలి పోయెను. ఇక నీయల్పులచే నేమగును?

చాతుర్వర్ణముల వారు పరస్పరము భోజన ప్రతి భోజనములు గలిగి సదాచారులై యైకమత్యముతో వర్తిం

చిన మొదల మనకు శ్రీమత్త్వమును స్వార్థసిద్ధియు లభింపదని మన సుశాస్త్రకారులు ,,శూద్రాన్నేనోదరస్థేన యదికశ్చిన్మ్రియేత ద్విజః। సభవేత్ శూకరో నూనం తస్య వా జాయతే కులే రాజాన్నం హరతే తేజః శూద్రాన్నం బ్రహ్మవర్చసమ్,, ఇత్యాదిగా వ్రాసి, చచ్చునప్పుడైనను శూద్రాన్నము తిన్నచో నా శూద్రుని యింట పందియై జన్మించునని యును, క్షత్రియుని యన్నము తేజస్సును. శూద్రాన్నము బ్రాహ్మణత్వమును నశింపజేయునని యిత్యాది స్మృతి శ్లోకములు కల్పించి". బ్రాహ్మణునికి శూద్రుఁడు వంటవాడుగా నుండవలెనను వేదవిధులు తెలియకుండ నుండుటకు, బ్రాహ్మణుఁడు వినా మరెవడును వేదమును పఠింపరాదను నియమ మేర్పరచిరి. అహా! మన పూర్వులెంతటి దూరదర్శకులో యోచించుడు. మన యాధిక్యతాలు శూద్రుల స్వభావ హీనముల వలన తక్కువగాకుండ, ,, అవిద్వాంశ్చైవ విద్వాంశ్చ బ్రాహ్మణాం దైవతం మహత్। ప్రణీతశ్చాప్రణీతశ్చ యథాగ్నిర్దైవతం మహత్॥ శ్మశానేష్వపి తేజస్వీ పావకో నైవ దుష్యతి। హూయమానశ్చ యజ్ఞేషు భూయ ఏవాభి వర్ధతే॥ దైవాధీనం జగత్సర్వం మంత్రాధీనంతు దైవతం। తన్మంత్రం బ్రాహ్మణాధీనం తస్మాత్ బ్రాహ్మణ దైవతం। ఏవం యద్యప్యనిష్టేషు వర్తంతే సర్వకర్మసు సర్వథా బ్రాహ్మణాః పూజ్యాః పరమం దైవతం హితః

ఇత్యాదిగా రచించి బ్రాహ్మణ్యమును నిలుపఁబెట్టిరి. “ఆగ్నే
నా ఇహాగచ్ఛంతు ఇహాతిష్ఠంతు ఇంద్రియాణి ఆగచ్ఛంతు
ఇహాతిష్ఠంతు-శ్రీకృష్ణః శరణంమమ-శ్రీకృష్ణాయగోపీజ
నవల్లభాయస్వాహా! వజ్రనఖాయ నారసింహాయస్వాహా,,
ఇత్యాది కల్పిత వేదమంత్రములను సృష్టించిరి. “ప్రాతః
కాలే శివందృష్ట్వా సర్వపాపం వినశ్యతి,, ఇత్యాది శ్లోకము
లెన్నియో రచియించి యున్నవారు. లేకున్న- ప్రమాణజ్ఞా
నమును నశింపఁజేసి, భ్రాంతిజ్ఞానమును స్థాపించుట సామా
న్యమా ?

మిత్రులారా! వ్రతమనగా వేదాది సత్యశాస్త్ర
ప్రకారము శ్రేయస్కరమైనట్టియు, జ్ఞానపూర్వకమైనట్టి
యు కార్యమును దృఢముతో పాలించుట అథవా చేయుట
యైయున్నది. ఈవ్రతము సమయాంతము జీవాంతమున
ని రెండు విధములు. సదాబ్రహ్మచారిగా నుండుట సదా
సత్యమే వచించుట మొదలగునవి జీవాంత వ్రతములు.
యుధిష్ఠిరుని యొక్క వ్రతము జీవన పర్యంతము అసత్య
ము చెప్పరాదని యుండినది. భీష్మపితామహుఁడు మరణ
పర్యంతము బ్రహ్మచర్యమును బూనియుండెను. కర్ణుఁడు
దానము చేయకుండ భోజనము చేయుచుండలేదు. సమ
యాంత వ్రతమనగా- నేకాలము దనుక నేదేయనుష్ఠా
నములు నడుపఁబడియునో- నాకాలము వఱకు నాలాగాక్రి

ష్ఠ ధర్మాదులను నడుపుట. అనగా మనుష్యుఁ డుత్తమ కార్యమొకదానిని సంకల్పబద్ధుఁడై, యెన్ని విఘ్నములు తటస్థించినను, తొణకని స్థైర్యముతో దానిని పూర్తి చేయుటకు వ్రతమని పేరు. ఇది లోకమునకు విరోధమైనది ; గనుక "యద్యపి శుద్ధం లోకవిరుద్ధం- నాకరణీయం నాకరణీయం" అన్నట్లు మనవారాలోచించి, వ్రతము లనేకములను కల్పించియున్నారు. వానిలో కొన్నింటిని వినుఁడు !

కృష్ణాష్టమి, అనఘాష్టమి- సోమాష్టమి- బుధాష్టమి- శ్రీకృష్ణ జన్మాష్టమి- దుర్గాష్టమి- రాధాష్టమి- ధ్వజనవమి- ఉల్కానవమి- దశావతార వ్రతము- రోహిణీ వ్రతము- అవియోగవ్రతము- గోవిందశయన వ్రతము- వైకుంఠ యేకాదశి- ప్రథమైకాదశి- సూక్ష్మద్వాదశి- తీర్థాణద్వాదశి- నరకచతుర్దశి- వ్యాసపూర్ణిమ- భీష్మపంచకము- ఉల్లాద్వాదశి- అఖండద్వాదశి- మనోరథద్వాదశి- ధరణీద్వాదశి- అంకపాదవ్రతము- దుర్గంధినాశన వ్రతము యమాదర్శన వ్రతము- శనిత్రయోదశి- అనంగత్రయోదశి- పాలీవ్రతము- రంభావ్రతము- శివచతుర్దశి- అనంతపద్మనాభచతుర్దశి- శ్రావణికావ్రతము- నక్షత్రవ్రతము- సర్వఫలత్యాగ వ్రతము- యుద్ధవిజయ పూర్ణిమ- సావిత్రీవ్రతము- కృత్తికావ్రతము- అనంత వ్రతము- నక్షత్రవ్రతము- వైష్ణవ నక్షత్రము- వైష్ణవనక్షత్ర పురుషవ్రతము-

శైవనక్షత్ర స్త్రీవ్రతము- మరియు పురుషవ్రతము- సం
పూర్ణవ్రతము- కామవ్రతము- శనైశ్చర వ్రతము- సం
క్రాంతివ్రతం పంచాశీతి వ్రతము- శకటవ్రతము- తిలక
వ్రతము- అశోకవ్రతము- కరవీరవ్రతము- కోకిలవ్రతము-
బృహద్వ్రతము- భద్రవ్రతము- అశూన్యశయన వ్రతము
గోత్రిరాత్రవ్రతము- హరకాల వ్రతము- లలితాతృతీయ
ము- ఉమామహేశ్వరవ్రతము- సౌభాగ్యవ్రతము- శయ
నవ్రతము- అనంతఫలదా తృతీయము- రసకళ్యాణి వ్రత
ము- ఆర్ద్రానందకరి- చైత్రతృతీయము- అంగారకచతుర్థి
విఘ్నవినాయక చతుర్థి- శాంతివ్రతము- సరస్వతీవ్రతము-
నాగపంచమి- భీష్మపంచమి- విశోకషష్టి- కమలషష్టి- మం
దారషష్టి- లలితాషష్టి- విజయసప్తమి- విశోకసప్తమి- పా
పవిమోచన సప్తమి- శర్కరాసప్తమి- కమలసప్తమి- మందా
రసప్తమి- శుభసప్తమి- రథసప్తమి- ఫలసప్తమి- జయా
సప్తమి- నందాసప్తమి- విజయదశమి- కుక్కుటీవ్రతము- అ
చలాసప్తమి- పుత్రద్వితీయము- గౌరీతృతీయము- విధాన
చతుర్థి- జయంతి- మహాజయంతి- శుక్లసప్తమి- పదద్వయ
వ్రతము- డోలావ్రతము- దమలవ్రతము- కులవృద్ధివ్రత
ము- అంధవ్రతము- ఉద్ధారవ్రతము- త్రిరాత్రవ్రతము-
త్రిస్పృశవ్రతము- ఉన్మీలనీ వ్రతము- పక్షవర్ధనీవ్రతము-
.ఋషిపంచమి- యమద్వితీయము- గోవర్ధనపూజ బృహస్ప

శివవ్రతము- అఖండవ్రతము- మాసవ్రతముఖండత్రింపు-
ఏకాదశీవ్రతములు 24- ద్వాదశీవ్రతములు 24- కార్తీక
మాసమాహాత్మ్యములు 30 దీపవ్రతములు- చాతుర్మాస్య
వ్రతములు- వైతరణీ వ్రతములనేకములు గలవు. ఈమహా
పమువ్రములో ,,జీవద్భర్తరి యానారీ ఉపోష్యవ్రతచారిణీ-
ఆయుష్యం హరతేభర్తుః సానారీ నరకం వ్రజేత్। పత్యౌజీవ
తి యాతుస్త్రీ ఉపవాసం వ్రతంచరేత్- ఆయుష్యం బాధతే
భర్తుర్నరకంచైవ గచ్ఛతి,, ఇత్యాదులు బ్రతుకునా? చూ
డుడు! మనవారెంత కృషిచేసియున్నవారు? ఆహా! వారి
కి ధన్యవాదములు!! ఇప్పుడెవరైనను భర్త జీవించియుండ
గా స్త్రీ వ్రతాదులు సలిపినచో శోకము కలుగునని చెప్పిన
యెడల, చెప్పినవారు శుద్ధయవివేకు లనునంతటిస్థితికిదిగియు
న్నవారు. మనశత్రువులు తాము వేదమతమువారని చెప్పి
కొనుచున్నారు. మనము ను అలాగే వైదికులనవలయు. మ
మతములన్నియు వేదములో గలవని చూపవచ్చును. యజు
ర్వేదములో ,,తచ్చక్షుర్దేవ హితం,, మన్మను మంత్రము
లో ,,మదీనా,, శబ్దముండుటవలన మహమ్మదీయ మత
ము వేదోక్తమైనది. ,,విష్ణోరరాట మసివిష్ణోః,, యని వైష్ణ
వ శబ్దముగలదు గాన వైష్ణవమతము వేదచోదితము. ,,శి
వోభవ,, యని యుండుటచేత శైవమతము వైదికమైయు
న్నది. ఋగ్వేదములో ,,కృష్ణంతఏవ,, యున్నది గనుకను

యజుర్వేదములో ,,పదావర్తాహా,, యని గాయత్రాన ను, యజుర్వేదములో ,,మృగోనభీమః,, యని నృసింహావతార వర్ణనగలదు గావునను, యజుర్వేదములో ,, నరసిం హైత్రే,, యనియు ,,గణపతయే,, యనియు గలదు కావునను ఈ ప్రమాణముల వలన మన యవతారములు మొదలైన సాంప్రదాయములు, మన పూజలు మన యాచారములన్నియు వేదోక్తములుగా నున్నవి. మఱియు మన యపూర్వవేదములో ,,వైవస్వతస్య సౌకాం యన్నముచేరి సమత్స్యావతార యర్థం। వేదోద్ధారంచ కృతవాన్ తస్మైమత్స్యాత్మనే నమః యనియును, క్షీరాబ్ధిమథనే యేన ధృతః పృష్ఠే మహీధరః- దేవైరత్నాని లబ్ధాని తస్మైకూర్మాత్మనే నమః,, ఇత్యాది ప్రమాణములెన్నియో గలవు. మన దేవునికి ,,తస్కరాణాం పతయే,, యని నామకరణము చేయబడినది. గాన ,,యథాదేవస్తథాభక్తః,, యనునట్లుగ- మనము వేదసంహితలుగాక మనకనుకూలములగునట్టి వేదములనగా- శ్రుతి యని, ఆగమమని శ్వేతఋక్కని, శోణఋక్కని, శుక్లయజుస్సని, కృష్ణయజుస్సని కల్పించవలయును. యీయుగమునకుం దగిన యవతారములను పూజించి గౌరవించ వలయును. మన మవతారపూజకులము.

హనుమంతాచారి—అవతారము లన్నింటిలోను హనుమదవతారము శ్రేష్ఠము. ఏయవతార పురుషుండైన

ను సూర్యుని భక్షించినాడా ? హిమవత్పర్వతమును మోసినాడా ? సముద్రముల్లంఘించినాడా ? గనుక నాంజనేయుఁడు పూర్ణావతారము. తక్కినవి యంశావతారములు.

రామకృష్ణుఁడు—రావణాసురుఁడు కైలాసము నెత్తికొని పోలేదా ? ఇంతకంటె నాంజనేయుఁడేమి గొప్పపని చేసినాడు ? దేవుఁడు కోతిగానవతరించఁ గలఁడనుటకంటెను దేవతా తిరస్కారము వేఱొకటియుండునా ?

కంఠీరవుఁడు—రావణుఁడు రాక్షసుఁడు ; మరియు రాముని చేతఁ జచ్చినాడు ; గనుక వాడధముఁడు ; ఆంజనేయుఁ డవతార పురుషుఁడు మాత్రము గానేరడు ; అతఁడు భక్తుఁడు ; భాగవతములో „అన్యేఅంశ కలాఃప్రోక్తాః కృష్ణస్తు భగవాన్ స్వయం,, అన్నట్లు కృష్ణుఁడు పూర్ణావతారుఁడు.

రామకృష్ణుఁడు—కృష్ణుఁడు ఒక నీచమానవుని చేతఁ జంపఁబడలేదా ? చచ్చుటలో శ్రేష్ఠత్వము గలదేని ; రావణునిచావే కృష్ణునికంటె శ్రేష్ఠమై యున్నది.

మండలాచారి—కృష్ణుఁడు శాపగ్రస్తుఁడై యున్నందున నాతఁడట్లు మృతినొందుట విధియై యుండినది.

రామానుజాచారి—మీరు శాపము ముఖ్యమందురేని ; రావణునికిని శాపముండినది. అసలు విష్ణువు తన చ

కరిముల్తో శుకుని మాటను ఖండించుటవలన గర్భాస్థులు మూరు మృత్యువును పొందునట్లు శాపగ్రస్తుడయ్యెను ! దేవీ భాగవతమును చూడుడు ! పద్మపురాణములో పార్వతి శాపముచేత రామావతారము నెత్తినట్లుండలేదా ? దేవుండాదువారి శాపమువలన యవతరించుచున్నాడని స్పష్టమయ్యెను. ఆదిశేషావతారులగు రామానుజాచార్యులు ధర్మరక్షణార్థమై యవతరించినారు. వారు శ్రీవైష్ణవులుగానున్నారు.

రామదాసు—శేషమనగా మిగతయని యర్థముగనుక నది పూర్ణావతారము గానేరదు. "ఏతేచాంశ కలాః పుంసః కృష్ణస్తు భగవాన్ స్వయమ్" అనియున్నది; గనుక రామావతారము పూర్ణమైనది. కృష్ణుడు భగవంతుని వల్లని వెంట్రుక యని విష్ణుపురాణములో గలదు; గాన కృష్ణుడు రామావతారము; యంశావతారము గూడను కానేరదు. దీనికెన్నియో ప్రమాణములు గలవు.

కంఠీరవుడు—నీతలకాయ ! "ఎద్దుమొద్దు స్వరూపాయ, దున్నపోతాయ నమోనమః" యన్నట్లు నిరక్షరకుక్షివి ! నీవు కూడా ప్రమాణాలు చెప్పేవాడవా ? ఎక్కడివో- నీప్రమాణాలు !

రామదాసు—నీముఖము ! నీవుమాత్రము చాలా చెడ్డినావు ! మూతిభద్రం ! పొగరుమాటలు మానుము!

(అని వంగ్లి కొరుకుచున్నాడు)

కంఠీరవుఁడు—హాత్ ధగిడీ కొడుకా! నీకిండ్లాడి పావలె చూచుకోరా!. (పూరిమీద గుద్దుచున్నాడు.)

కమండలాచారి—రండాకొడకా, నీపాట్లు యివిగో గ్రహించుము. (కొట్టుచున్నాడు.)

రామదాసు—అయ్యో! చంపినారురా! చండాలులు! (అని అరచుచున్నాడు)

(స్మార్తులు—అందరొక్క పెట్టుగా వైష్ణవులపైబడి) తన్ను- కొట్టు- పొడు- గుద్దు- ఈడ్చు- పూడ్చు- చంపు- చింపు. (అని ధడాధడా తోముకొనుచున్నారు.)

హనుమంతాచారి—శ్లో. పాద తాడన మాది మధ్యే పీడనం ముఖభంజనం। రామదాసీ శిరోమధ్యే వారం వారం ద్రఢూధనం. (అని పరుగెత్తుచున్నాడు.)

గణేశయ్య—శ్లో. పలాయన మహామంత్రం- పర మాహ్లాద కారణం. (అని వెళ్ళుచున్నాడు)

సభాపతి— మహాశయులారా! వినుఁడు వినుఁడు!! వినండి వినండి!! నేజెప్పుదానిని వినండి!!! మనసభ యుద్ధముతో ప్రారంభమైనది; ఇది తప్పక శాంతముతో ముగియవలసి యున్నది. గాన నేటికి చాలించుచున్నారము. రేపు తప్పక సభ్యులందరు దయచేసి వచ్చుటకు ప్రార్థించుచున్నారము. (చప్పట్లు)

మూడవ నాటి సభ

సభాపతి—ఓం గణానాం పతయే నమః (అని ప్రార్థనము చేసి) పురోహిత మహాజనులారా! [మనము కేవల శాస్త్ర సమ్మతములతోడనే సిద్ధాంతము చేయక యుక్తిని సయితము ప్రయోగించ వలయును. మనము పరస్పరము కలహించు చుండుటవలన మన శిష్యులును కలహించు చుందురు; గనుక నిది మంచి యుక్తి యనియును సమీచీనమనియు నా యభిప్రాయము. "కేవలం శాస్త్రమాశ్రిత్య న కర్తవ్యో హి నిర్ణయః। యుక్తిహీన విచారేతు ధర్మహానిః ప్రజాయతే" యని యున్నది. ఇప్పుడు యుక్తియనగా న్యాయమైనది-యోగ్యమైనది యని మన శత్రువు లర్థము చేయుచున్నారు. అది తప్పు; యుక్తియనగా చమత్కారము కల్పనమని యర్థము. ఈ విషయములో మనవారి యాచరణమే చాలినంత ప్రత్యక్ష ప్రమాణమై యున్నది. అన్యులు యుక్తివిహీనులై కేవల వేదాది పఠనము చేయవలెనని యందురు. మరియు నర్థసహితముగ పారాయణమును, తన్మంత్రవ్యర్థముల ప్రకార మాచరణమును జరుపవలె ననుచున్నారు. "సకలక్రియాత్ వృథాచేష్టాః" యన్నట్లు నీ వ్యర్థ ప్రయత్నములతో లాభముండునా? ఉం[illegible]డు. "యేన కేనాప్యుపాయేన ధనవాన్ పురుషో భవేత్"

తే యుపాయము చేతనైనను ద్రవ్యసంపాదన కావలయు
ను; మాధ్యము వ్యాపింపవలయును. స్థాలీపులాకన్యాయా
నుసారముగ నొక యుదాహరణము చూడుడు! మన బం
ధువగు మధుపిర్యూచార్లు, భాస్కరరావునకు రామాయ
ణ పారాయణ విధాన ముపదేశించి గోభూహిరణ్య వస్త్రా
ది దానముల మూలముగ మూడువందలు సంపాదించినాడు
మన వారి కల్పనా సామర్థ్యమును వినుండు!

“అస్య శ్రీ రామాయణ మహామంత్రస్య-వాల్మీకి
ర్భగవాన్ ఋషిః-రామచంద్రో దేవతా-హ్రీం బీజం
హ్రీం శక్తిః-హ్రాం కీలకం-మమ రామచంద్ర ప్రసాద
సిద్ధ్యర్థే-జపే వినియోగః, ధర్మాత్మా-అంగుష్ఠాభ్యాంన
మః-సత్యసంధశ్చ-తర్జనీభ్యాంనమః-రామః--మధ్యమా
భ్యాంనమః-దాశరథిర్యద, అనామికా భ్యాంనమః-పౌరుషే
చాపత్రిద్వంద్వః--కనిష్ఠికాభ్యాంనమః--శక్తైనంజహి రావ
ణం-కరతలకర పృష్ఠాభ్యాంనమః-ధర్మాత్మా! హృదయా
యనమః-సత్యసంధశ్చ శిరసేస్వాహా! రామః-శిఖాయై
వౌషట్! దాశరథిర్యది కవచాయహుం! పౌరుషేచాప
త్రిద్వంద్వః! నేత్రత్రయాయ వౌషట్! శక్తైనంజహి
రావణం భూర్భువస్సువరోం ఇత్యాది దిగ్బంధః! ధ్యానం “స
హస్రాదిత్యసంకాశం సర్వశత్రునిబర్హణం రామశక్తిహ
తాంవందే అమోఘం రామసాయకం”, జపమత్రించద

ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథిర్యది। పౌరుషే చా ప్రతిద్వంద్వః శరైనం జహి రావణిం॥ ఈ ప్రకారముగ నిట్లు 21 మార్లు జపించి రామాయణమును పారాయణము చేయవలెనని విధించి నాడు. ఈలాగే రామకోటి మహిమను కల్పించి యుండుట మీకు తెలిసిన యంశమే కద! మోటుమనుష్యు లెందరో రామకోటికి ద్రవ్య మిచ్చువారు గలరు.

వంచక సోమయాజి—సభికులారా! మన పూర్వజులు భుజములను కాల్చియు, పంచగవ్య మిప్పించియు, చాంద్రాయణ-ప్రాజాపత్య-సాంతపనాది ప్రాయశ్చిత్తములు చేసి మత భ్రష్టులను మతాంతరులను మనలో జేర్చుకొనుచుండిరి. దానిని మన మిటీవల నుపేక్షించితిమి. ॥ప్రాయో నామ తపః ప్రోక్తం చిత్తం నిశ్చయ ఉచ్యతే। తపో నిశ్చయ సంయుక్తం ప్రాయశ్చిత్తం తదుచ్యతే॥ అసత్తులు పాప నివృత్త్యర్థమై చేయబడు శుద్ధి సంస్కారము, చిత్త శుద్ధికి సాధనముగా నుండెను. మరియు నాతురులై వచ్చి ప్రార్థించిన వారిని దగ్గర జేర్చుకుండుట పాపమై యున్నది. అంగిరసులు నిట్లు చెప్పియున్నారు. ఆర్తానాం మార్గమాణానాం ప్రాయశ్చిత్తాని యే ద్విజాః। జానంతోఽపి న యచ్ఛంతి తేఽపి తద్దోషభాగినః॥ అని యున్నది. పూర్వము కర్ణాటమహారాష్ట్రుని అసల్ ముసల్మానులను పదివేలమంది

నా శుద్ధిచేసి మనలో కలిపి యున్నారు. చూడుడు! "పర
స్వార్జ్యాజ్ఞయాకణ్వో మిశ్రదేశ ముపాయయౌ। మ్లేచ్ఛాన్
సంస్కృత్యచా భావ్య తదాదశ సహస్రకాన్,, మరియు
భవిష్య పురాణములో "రామానందస్య శిష్యోవై అయో
ధ్యాయా ముపాగతః। కృత్వా వినామతం మంత్రిం వైష్ణ
వాంస్తా నకారయత్। ఫాలే త్రిశూలచిహ్నంచ శ్వేతరక్తం
తదాభవేత్। కంఠేచ తులసీమాలా జిహ్వారామ మహాకృ
తా। మ్లేచ్ఛాస్తే వైష్ణవాశ్చాసన్ రామానంద ప్రభావతః॥
అని మ్లేచ్ఛు లనేకులు వైష్ణవులైనట్లు ప్రమాణములు గల
వు. దివ్యసూరి చరిత్రము నాల్గవ సర్గలో శఠకోపులు
శూద్రుడని స్పష్టముగా జెప్పబడినది. "తత్రాసీత్ పదజా
తేషు కశ్చిద్భాగవతాగ్రణీః......కారితి తనయోజాతః
కారితి కథితఃసదా। తతో జాతః సుతస్తస్మాత్ శఠకోప
ఇతీరితః,, ఇత్యాదిగా పాండ్యరాజ్యమందు కురుకాగ్రామ
నివాసియగు కారియను శూద్రుని పుత్రుడు శఠకోపుడని
యున్నది. ఆళ్వారాదు లంత్యజులని మీరు తెల్సియున్న
నారుగదా! ఈలాగు మత లాతలు నామములు బెట్టియు
తులసిపూసలు గట్టియు, రాళ్లను మెడ కంటగట్టియు, వాత
లు వేసియు, స్తూరులు బూసియు, కోతలు గోసియు, జుట్లు
కత్తిరించియు, తమ తమ శిష్యుల నభివృద్ధి చేసికొనుచున్నా
రు. బౌద్ధులి స్లాము జనులను గుణకర్మ సంభావనము నా

మార్పుచేసి తమలో గలుపుకొను చున్నవారు. దీని సాధు రించుటకై మనము ప్రతిబంధములు చేయవలయును. లేకున్న మనము బహిష్కరించిన వారిని వారు దగ్గర జేర్చుకొందురు. దాన దిన దినంబులకు మన బలిమిబులు సన్నగిల్లునేమో! త్వరపడవలయును. మన వారిలో కొందరు కురుచబుద్ధిగలవారు దీనిని యొప్పుకొనక యున్నారు. అది సరి కాదు. మన శంకరాచార్యులను గురించి మణిమంజరి గ్రంథములో జారజుడని సంకరుడనియు, మధ్వాచార్యులు మ్లేచ్ఛుడని, విధవా పుత్రుడని సౌరపురాణమందును గలదు. మన యాచార్యుల గతు లిట్లున్నప్పుడు యితరులను గురించి యోచింప వచ్చునా? ఎద్దు తెగించుకొని పోగా త్రాడుకొరకు యేడ్చినట్లు మనము కూడు లేక మాడుచు కాలము నాక్షేపించరాదు. మన మందరమును దివాన్ గారి యింటిలో భుజించినవారమేగదా? దివానుగారు మాంస భక్షణమును మద్యపానమును చేయుచుండునది మనకు దెలియునా? కడుపునిండ మృష్టాన్నము చేతినిండ పైకము వచ్చుచుండగా దేనినైన యోచింప వచ్చునా?

వైకుంఠ చయనులు—మహాశయా! ఆర్యులు నాస్తికులా? మనము నాస్తికులా? మనలను వారును వారిని మనమును నాస్తికులని పిలుచుచుండుటలో సత్యమేది?

మహాపంచకులు—ఉన్నదానిని యున్నదనువారున్నూ, లేనిదానిని లేదనువారును ఆస్తికులనియు- లేనిదానిని యున్నదనువారును, ఉన్నదానిని లేదనువారును నాస్తికులని శాస్త్రము చెప్పుచున్నది. శాస్త్రవాదము మనకు పనికి రాదు. ,,బ్రహ్మవాక్యం జనార్దనః-బ్రహ్మబీజాయతే నమః,, అన్నట్లు బ్రహ్మయ్యగారు చెప్పినదే ప్రమాణము. ,,వదామి సర్వం సలిఖామి కించిత్,, స్వేచ్ఛగా మాటలాడ వలయునుగాని వ్రాతరూపముగ నేమియు నుంచ గూడదు. ఎల్లప్పుడును, అప్రధాన విధాన సమాధానములున్ను అశాచ్య ప్రదానములును, వివేచన తిరోధానములును మనవాదముగా నుండవలయును. ఇంతకంటె మరివేరు యుపాయ మేమియు లేదు.

మిర్జాసాబు—కొందరి బద్మాషులతో ఆర్యులపైన నౌరంగజేబు అత్యాచారములు చేయించు టుచితమని నాకు దోచుచున్నది. దీనా యభిప్రాయ మేమి ?

మహాపంచకులు—నీ యోచన బాగుగనే యున్నది. ఎందుకనగా మన శత్రువులే పనులు త్యజించి యున్నవారో మనమట్టి పనులను స్వీకరింప వలయును. వారికి ప్రమాణములైనవి మనకప్రమాణములు. వారప్రమాణములనినవి మనకు పరమప్రమాణములు. మన సిద్ధాంతములు వారికి విరుద్ధములైనప్పుడు వారి సిద్ధాంతములు

మనకు ప్రక్షిప్తములగును. ఉదాహరణముగా మనుస్మృతి యందు "అనుమంతా విశసితా నిహంతా క్రయవిక్రయీ సంస్కర్తాచోపహర్తాచ ఖాదకశ్చేతి ఘాతకాః" అన గా హింస కనుమతి యిచ్చువాడును, హింసించువాడును, అమ్మటకు తీయువాడును, విక్రయించువాడును, మాంస మును వండి పక్వము చేయువాడును, వడ్డించువాడును, తిను వాడును అందరును ఘాతుక పాతకులని యున్నది. దీనిని మహ పగవారు ప్రమాణముగ స్వీకరించుచు నదే మనుస్మృ తియందు గల "నమాంస భక్షణే దోషో నమద్యే నచమై థునే। ప్రవృత్తిరేషా భూతానాం నివృత్తిస్తు మహాఫలా" అనగా మాంసభక్షణము. మద్యపానము, మైథునము-మను ష్యులకు స్వాభావిక ప్రవృత్తులు గాన వీనియందు దోషము లేదు. అను దానిని ప్రక్షిప్తమని వేదశాస్త్ర • విరోధమగు టచే, త్యాజ్యమని ధర్మహాని యగుటవలన నిషిద్ధమని, చె ప్పుచున్నారు. మొదటి శ్లోకము ప్రక్షిప్తమనియు వేదములో యజ్ఞార్థము పశువధ గలదుగాన క్రింది శ్లోకమే ప్రమా ణమనియు మనము చెప్పుచున్నారము. ఆర్యులు దెబ్బలా టన్న పలాయనులగుదురు; శాస్త్రార్థమన్న పంధములతో వేయుదురు. మనవారు మొదటిదానిలో స్వభావముగ సమ ర్థులై యున్నారు; రెండవదియగు శాస్త్రార్థము మనవా నిక్షత్రియులకంటెను మిక్కిలి దూరము; గనుక [illegible]

విద్యను పరిత్యాగించుట కెన్న యగును కర్మరలో పరిబంధము చేయవలయును. "శ్రీ పరిమితి యమాణస్య కాలః పిబతి తద్రసమ్,, యన్నట్లుగ నాలస్యము చేయరాదు. కార్యభంగ మగును. ఈ కార్యమంతయును మనకు ద్రవ్యలాభముగలదు. మన లౌకికశిష్యుల నీ పనికి పురికొలిపిన వారింటిలో దగుల్కొని యున్న శరణ మపేక్షింతురు. ఆ సందర్భమున మనము న్యాయవాది నామధారకులకు మధ్యవర్తిత్వము జేసియు కూటసాక్ష్యములకు పూటపడియు ప్రయాణములకు ముహూర్తములు వెదకియు, లంచపంచములు కుదిరించియు, పెళ్ళికీర్తులలో రొక్కమును లాగవచ్చును. ఈ మహాత్కార్యమువలన వకీళ్లును, పూటకూళ్లవారును, జూదరులును, వారాంగనలును, సర్కారు నౌకరులును ద్రవ్యార్జనము చేయుదురు; గావున మనకు పరోపకార పుణ్యమున్ను లభించును.

అన్నింటికంటె మనలో నౌక శ్రేష్ఠత్వము గల దదే మన్నను, "భిక్షాన్నం మోక్షసాధనమ్,, అను ప్రమాణము చొప్పున "భవతి భిక్షాందేహి, యను యధికారము గలదు. ఈ యధికార బలముచేతనే పూర్వము రావణుడు భిక్షార్థియై సీతను హరించెను; విష్ణువు భిక్షము నెపమున బృందను పొందెను; వామనుడు భిక్షాటనముచేత బలిని వంచించెను. విశ్వామిత్రుడు భిక్షార్థియై హరిశ్చంద్రుని

బోధించెను. భిక్షాటనయగు మహాదేవుడు, ఋషిపత్నులను జెరిచెను. సన్యాసియైన యర్జునుడు, బలదేవుని వంచించి సుభద్రను వశపరచుకొనెను. గనుక మనము తీర్థస్థానములందును, దేవ మందిరములందును, శుభకార్యములందును, యశుభ కార్యములందును, భిక్షాగ్రహులై నానావిధములచేత మన పూర్వజుల పద్ధతి ననుసరించి, మన సనాతన మండలికి సార్థకత్వము సంపాదింప వలయును.

వివేకములేని యార్యులు, వర్ణమును గుణకర్మ స్వభావమును బట్టి నిర్ణయింతురు. వర్ణమనగా రంగు; రంగు శరీర సంబంధమైనది గాన చర్మపరీక్షలో వర్ణము తెలియును. మనము చర్మకారులవలె చర్మము యొక్క వర్ణమును బట్టి జాతిని స్థిరపరచ వలయును. అనగా మనకు జన్మము చర్మము, వర్ణమునకు నాధారములై యున్నవి. ఆర్యులు శుభ్రమును మరుగందురు. అది తప్పు మనది యథార్థకరం స్థిరస్తంగా నుండవలయును.

ఇనప్ప—ముసుగు విషయములో హిందువులు పొరబడి యున్నారు. హిందూస్త్రీలును జైనస్త్రీలవలె బహిర్దేశమునకు బోవునప్పుడుకూడ భిక్షులగా నుండవలయును. దేవుని ధ్యానము చేయునప్పుడు స్త్రీ పురుషులందరను భిక్షులగా నుండవలయును. భిక్షులగా నుండుట వలన చిత్తశుద్ధిగా లగును. దేశదమ్మట్టు భక్తులుండ వలయును.

బసప్ప—మీ మూఢంగులకు మోక్షమే లేదుగదా మఱి యెందుకు ?

సభాపతి—మీరు మొదటికే రాగూడదు సుమా ! మనము దివ్యజ్ఞాన సభవారు చెప్పినట్లుగా నొకరిని మఱి యొకరు, యేవిషయమందు గాని యాక్షేపింపరాదు. ఒకరిని జూచి మఱియొకరు నేర్చుకొన వలయును. మన యాదు వారిని జూచిగదా కోమట్లు తలలు బోడించు కొనుటకు నేర్చుకొనిరి ? ఇటువంటి సంస్కారములు జరుగుట వలన దోషమేమియు లేదు.

తోకయ్య—మంచిది ! జైనుల దేవతలు దిగంబరముగా నున్నవి. మన దేవతలు అలంకార యుక్తమై, వస్త్రాభరణములతో విభూషింప బడుచున్నవి. ఇప్పుడెవరిని జూచి యెవరు నేర్చుకొన వలయును. మన విగ్రహములను బిత్తలగా నుంచవలయునా ? అథవా జైనులు యలంకారములు చేసికొనవలయునా ? మహమ్మదీయులకు జుట్లులేవు ; మనకున్నవి. ఇప్పుడెవరు విడిపించ వలయును ? ఎవరు త్యజింప వలయును ? సున్తీ చేయుటలో సయితము నిరాశంక కలుగుచున్నది. చక్రాంకిత వాతలు వేసికొనుట యందును భిన్న పుట్టుచున్నది. నొష్టపై బెట్టుకొను సాంప్రదాయ చిహ్నములలో నేది శ్రేష్ఠమను సందేహముతీరవలసివచ్చినది.

మహాపండితులు—మహాజనులారా ! హిందూస్థాం

ప్రదాయ మనగా నొక నాటకశాలయని భావించుడు. నా
టకమునం దెవడు యేవేషము వేయునో వాడా వేషమునకు
దగినట్లు వర్తింప వలయును. వేషధారుడు రంగమునకు వ
చ్చి, తాను కంసుని వేషములో నుండి వటించుచు "నేను
రంగయ్యకొడుకు తిమ్మయ్యను" అని నిజము చెప్పిన యె
డల, రసాభాసముగ నుండదా? మన మీసాంప్రదాయ
క నాటక రంగములో, వేషధారులై యున్నారము. ఈ నా
టకము, ద్రవ్యార్జనము కొరకు తయారు చేయబడినది; గ
నుక ప్రదర్శనమందు పురుషుడు స్త్రీయగును; స్త్రీ-పురుష
వేషము ధరింపవలసి వచ్చును. అంతయు కపటము. దీనిలో
మనమెంత చాకచక్యముగ పనిచేసిన నంతలాభము గలదు.
కపట నాటక సూత్రధారియగు నాపరమేశ్వరుడీలాగునే
లీలావినోదుడై కాలమును గడుపుచున్నాడు. కపటివేష సా
మాన్యమైనదా? అనేక జన సమూహము లోగల యొక
ని జేబులోనుండిన పదార్థములను మాయముచేసి తీసికొను
ట యెంతటి యసాధారణమైన శక్తిగా నుండవలయును?
మన శిష్యులలో ననేకులు వ్యాపారము జేయునప్పుడు, కొ
నువారి యెదుటనే- పది గజములను కొలిచి యిచ్చిన గుడ్డ,
నిజమునకు నెనిమిది గజములుండు నట్లును, ప్రత్యక్షముగ
నందరి యెదుటను తూచిన మణుగు పదార్థములో, మూడు
ధడియము లుండు నట్లును, తక్కెడ తలక్రిందులు చేయు

కొంతటి పరమ కౌశల ముండవలయును ? ఈలాగు, మన శిష్యులందరును వారివారి వృత్తులలో కపటమును ప్రయోగించి జీవించు చున్నవారు.

మనుష్యుడు పక్షపాతి కాకూడదని శాస్త్రము చెప్పుచున్నది. అందరును నిష్పక్షపాతము శ్రేష్ఠమని చెప్పుచున్నారు. ఇట్లుండగా- నజ్ఞానమునుండి దూరమగుటయు, నవిద్యను దూషించుటయు, మాంసమును మద్యమును త్యజించుటయు, పశువధను మానుకొనుటయు, కపటమును వదలు కొనుటయు, మొదలగునవి పక్షపాతములుగావా ? నిష్పక్షపాతము గలవారు సన్మార్గ దుర్మార్గముల రెంటిని యవలంబించ వలయును. దేవుడును నాలాగే పక్షపాత రహితుడై మంచి చెడ్డల రెంటిని సృష్టించి యున్నవాడు. ఈ రెంటికిని భేదమెంచని వారికి యద్వైతులనిపేరు. దీనికాక్షేపించు వారెవరైన యుండిన నో మాటలాడ వచ్చును.

బహాబుదీన్——శత్రువులను జయించుటకు సామ దాన భేద దండములని చతురో పాయములు గలవు. ఈ నాలుగుపాయముల చేతను మన పగవారగు నార్యులు లొంగ కున్నారుగదా ? యేమిచేయ వలయును ? ఆర్యులు మహమ్మదు మతఖండన గ్రంథములు నూరులకొలది ప్రచురించిరి. అందులో ముఖ్యముగ ,, కుల్లియాత్ ఆర్యముసాఫర్,, అను గొప్ప గ్రంథముపైన లక్షరూపాయలకు (దా

పా) వ్యాజ్యము వేయబడెను. గ్రంథమందలి విషయము లన్నియు సత్యమైనవియని, నిర్ధారణ చేయబడి వ్యాజ్యము హైకోర్టులో కొట్టబడి పోయి మహమ్మదీయులకు గొప్ప దౌర్భాగ్యము సంభవించెను. ఆతరువాత 1897 సం॥ మార్చి 6 వ, తేదీ- ఘోరకృత్యముచేత, పండిత లేఖారామును చంపివేసిరి. ఈ మహావీరుడు మృతినొందిన కొద్ది దినములలోనే, మాలోని మహమ్మదీయ మౌల్వీలు కొందరార్యసమాజమున జేరి, ఖండన గ్రంథములు వ్రాయసాగిరి. ఈప్రకారముగ రెండు ప్రయత్నములు వ్యర్థమైనను, విడువక మరల ప్రయత్నించి, ఆర్యసమాజము పొలిటికల్ సంబంధమైనదనియు, తత్సమాజికి సభికులందరును రాజద్రోహులని ప్రకటింప జేయబడెను. అదియు విచారణానంతరము గవర్నరులును, సైన్యగాయి మొదలగు ప్రభువులు, „ఆర్యులు నిర్దోషులు,, అని తీర్మానించిరి. ఇటీవల మన చేత నేమియు గానందున, ఆర్యులలో చేరిన మౌల్వీలను మర్దింప తీర్మానించి, లాటీలతో తలలు పగుల గొట్టించితిమి. అక్కడికిని, వారు సమస్తయాపదలను భరించి, శాంత చిత్తులై తమ పనిని విడువక వ్యాపింప జేసిరి. అన్యులపై మహమ్మదీయులిట్టి ఘోరకృత్యము లాచరించి బాధించినను, యితర మతముల వారెవరును, తాము ప్రత్యక్షముగ నేమియు సహాయము చేయుక పోయిరి. మా వారి చర్యలనెల్ల వర్ణించుచు

(మౌల్వీ అబ్దుల్ గఫూర్) ధర్మశాలుకు "నఖశే ఇస్లామ్," అను గ్రంథమును వ్రాసి ప్రచురించెను. తుట్టతుదకీ చర్యల వలన మహమ్మదు మతమునకును, యామతస్థులకును నాడు పేరు కలిగెను. ఇంతి చాలక నిప్పుడు మిర్జాసాబుగారి సలహాను, మీరు ప్రబల పరచుచు నామోదించుట చూడగా- మీరార్యులనే గాక, మనుష్యులనుగూడ వంచించినట్లున్నారి. సభావతిగారిందు కేమి సెలవిత్తురో వినగోరుచున్నాను.

అగ్రాసనాధిపతి—మన మందరమును అసలు పురోహితులన్నమాట మరచి పోరాదు. మీరామాట మరచి పోయినారు. మన పౌరోహిత్యమునకు లోబడిన మతమతాంతరు లందరును, మూర్ఖులలో వజ్రమూర్ఖులనియు, వారికి గురువులమగు మనము, ద్వేషులలో కుటిలద్వేషులనియు, సిద్ధాంతము చేయబడలేదా? ఇప్పుడు మీకుండోచిన వేరొక యుపాయమేదైన సభలో తెలియజేయ వచ్చును.

అచ్చ్యణ్ణాచారి—ఆర్యులపై యత్యాచారములు సలుపుటలో మహమ్మదీయుల వంతు ముగిసినది. ఇప్పుడు మనవంతు వచ్చినది గావున హిందూ సాంప్రదాయకు లందరొక్క పెట్టుసగాని ప్రత్యేక ప్రత్యేకముగ గాని యార్యులను దీకొన వలయును.

మహావంచకులు—బడాబుడ్ గారూ! నేను మి

.మ్మును వంచించు చున్నారని చెప్పితిరే!-నిజమా?. అన్య
లను మీవారు చంపినది కొట్టినది పాపంచనము వల్లనేనా?
కొంచెము న్యాయముతోట్లు మీముఖమును త్రిప్పి మాటలా
డుము! కాఫరులను చంపుమరి వారిని లూటీచేయుమని ష
రబత్తుమని మీ ఖురాను, చెప్పుచున్నది; గనుక రిమ్ముల
ను మీ ఖురాను, వంచించి యున్నది. అదోషమును మీ
రు మానుంట గట్టవచ్చునా? మనలో నెవరుగాని వారివారి
మతమున్నట్లు వారు ప్రవర్తింతురు గాని, యొకరిమాట
పాటింతురా? నేను మీమతములు చెప్పినట్లు మీరు న
డచుకొండని చెప్పినాడను. హత్యలు గన్నెరలు లూటీలు
పాటీలు చేయకపోతిరా- మీమతమునకు విరోధులగుదురు.
వారివారికి స్వర్గమో- నరకమో- వారివారి మతము లిప్పిం
చు చున్నవిగాని, సంపాదించు కొనువారెవరు గలరు? మీ
వారు ప్రభుత్వమును సంపాదించు కొనిరి. గాని మీమత
ము వానిని పోగొట్టెను. మీరు నన్ను వంచకుడని చెప్పిన
ది బాగున్నది. ఒక పౌరాణికుడు రామాయణము ముగిం
చిన తరువాత వినువారిలో కొందరు స్వామీ! రావణా
సురుడు రాక్షసుడా? అథవా రాముడు రాక్షసుడా?
యని ప్రశ్నించెను. పౌరాణికుం డందులకు, అయ్యలారా!
వారిద్దరిలో నెవరును రాక్షసులుగారు. మీవంటిబుద్ధిమాంద్యు
లకు పురాణమును చెప్పివినిపించిన నేనే- రాక్షసుడను. అని

బదులు చెప్పికొట్టున్నది. అన్యమతస్థులగువారు చెప్పినదియు సరికా
దు. హత్యలు అత్యాచారములు సభ్యేతరుల పనులు గానే
రవు. మనహిందూ సాంప్రదాయము లాలాగు బోధింపవు.
మనము స్వార్థసిద్ధియును పరార్థసిద్ధియు రెండును పొంద
వలయును. ఇందుకు హితాహిత మార్గమే సాధనము.
మనలో కొంత రాజ్య సమాజమున కృత్రిమసభికులై చేర
వలయును; వారిలో సంతర్భాగము లేర్పడుటకు తంత్రము
లు పన్నవలయును. తరువాత సందులో నేమియు సత్యము
లేదనియును, మాహాత్మ్యము బీరి కలుగలేదనియు వెల్లడి
పరచి, వదలు కొనవలయును. అటులిమ్మట ఆర్యసమాజ
మును జయించితి మనియు దానిజ్ఞాపకార్థమై ‘విజయ
మైజయంతి,, యను పేరుతో నొక పండుగచేసి యుత్సవము
ను జరుపవలయును. మనము జయించు విధాన మెల్లసగా
ప్రశ్నవేయుట- ప్రత్యుత్తరము చెప్పునంతలో మరియొక
ప్రశ్నవేయుట- మరియొకడు గట్టిగ యరచుచు పరిహాసించు
ట- వేరొకడింకొక ప్రశ్నవేయుట- కొందరు చప్పట్లుకొ
ట్టుట- సందడి చేయుట- యీసందడిలో నాలుగు మర్దించు
ట- కోలాహల యుక్తముగ వెళ్ళివచ్చుట- యీలక్షణము
లతోడనే- మనము జయించుటకు యోగ్యులమై యుండవల
యును. ఇంతకంటెను హెచ్చుగ మనము పోరాదు. మనదే
వాలయముల లోపలికి ఆర్యులను రానివ్వకూడదు. ఆర్యులం

దేవాలయములలో ప్రవేశించినయెడల దేవునికి యభిషేకము చేయవలసి వచ్చును గనుక, అట్టి పెద్దమనుష్యులు లోపల ప్రవేశించిన యార్యులవల్ల వసూలు చేయబడు ధనములు సని ప్రికట్టడలు గుళ్లలో నరికించవలయును.

లక్ష్మీకాంతశర్మ—వేశ్యలు దేవాలయములో ప్రవేశించినచో దేవుడపవిత్రుడు కాక పోయినప్పుడు ఆర్యులు ప్రవేశించిన మాత్రమున నపవిత్రుడెట్లగును? దేవుడు దుష్టునయిన యపవిత్రుడగుటయు, వానికి ప్రాయశ్చిత్తము విధించుటయు సంభవమేనా? మానవుడు ప్రవేశించుటవలన నపవిత్రుడగు దేవుడు మన యాత్మల నెట్లు పవిత్రము జేయగలడు? ఈ యేర్పాటు నా కంతగా బాగుండలేదు.

సభాపతి—అయ్యా! మొదట మీ లోపల చూపును కాని తరువాత బైటికి దృష్టిని రానియ్యవలయును, జైనుల దేవతలు సిద్ధశిలయందును మహమ్మదీయుల దేవుడేడవ యాకాశమందును క్రిస్తవుల దేవుడు మోక్షలోకమందును మన దేవుడు గుళ్లలోను నుండుటను యంశమును మఱచితి రేమి? మన దేవతలు వేరువేరుగాను భిన్నభిన్న స్థానములందును వివిధగుణములు గలిగి యున్నారు, దీనిని యోచించి మాటలాడుడు! మనలో కొందరికి ఆడ దేవతలును మఱి కొందరికి మొగదేవతలును గలరు, మన దేవతలకు నా

ద్యములు మేవాలు మొదలగు నాహారములు గావలయును. ప్రతిసంవత్సరమును వివాహాది సంస్కారములు జరుగవలయును. మన దేవుళ్లకు చలికాకుండ మందిరములు గావలయును. దొంగల భయములేకుండ చేతులలో నాయుధములుండవలయును. సిడులాడవలయును; శూలములు గుచ్చుకొనవలయును. నిప్పులు దొక్కవలయును. బండ్లపై నూరేగించ వలయును. పండ్లతో గొట్టవలయును. ఘంటా నాదములు చేయవలయును. దీపము లుంచవలెను. ధూపములు వేయవలెను. ఎన్నియో దడబడ లున్నవి. ఇట్టి మన దేవతలు అపవిత్రములు గాకుండునా? యావేశములు లేకుండునా? ఇవన్నియు నెవరి పొట్టలు నింపుటకని కల్పింపబడి యున్నవో యోచించి మాటలాడ వలయును.

లక్ష్మీకాంతం—వీనిలో నొక్కటి యైనను భగవంతుని లక్షణముగా నుండలేదుగదా? లేనిదానిని యున్నదని భావించువారు నాస్తికులని మహావంచక సోమయాజులుగారు సెలవిచ్చి యున్నారు; గనుక మనము నాస్తికులా?

వంచకులు—ఆస్తిక నాస్తిక శబ్దార్థములు విచారించ నక్కరలేదా? ఆస్తికు లనగా ధనికులనియు నాస్తికు లనగా దరిద్రులని యర్థము. ఆస్తి=కలదు. నాస్తి=లేదు. మన కెంతయుండినను తృప్తి లేదుగాన నాస్తికులము.

ఇదిగాక వేరే యర్థము చేయకూడదు. ఆస్తి యు

సేగా సంపదయని యందరికీ దెలిసినదే కద? పురోహిత్యుల
గ్నివంటి వారలు; వారికి తృప్తియను టెక్కడ? ఆర్యుల
న్నుజయించు వఱకును మనము నాస్తికులమని నా యభిప్రా
యము. అయితే జయించు విధాన మతిగోప్యము. ॥గోప్యం
గోప్యం పునర్గోప్యం॥ ఆర్యులు శాస్త్రార్థమునకు ఛాలెంఢ
స్సు ప్రకటించిన వెంటనే మనమును సమ్మతించవలయును
అధికారు లందరును తప్పక హిందువులుగానో-ముసల్మాను
లుగానో-క్రైస్తవులుగానో గిలరుగదా? గనుక మన పక్ష
మవలంబింతురు. వారిని, ఆర్యులతో శాంతిరక్షార్థమై
పూచీ తీసికొనుటకు ప్రార్థించవలెయును. అట్లు ముచ్చిల
కా తీసికొన్న తరువాత ఆర్యులు శాస్త్రార్థమును నిల్పివే
యుదురు. అప్పటికిని మొండివహించి వాదనకు పూనుకొం
దురేని కాలుద్రొక్కి జగడము జేసి యల్లరి రచించినయెడ
ల నశాంతి కారణ మార్యులపై యుండును గనుక శిక్షలు
గలుగును. మనము జయింతుము. మన కింతకంటె వేరుమా
గ౯ము లేదు. ఎందుకనగా హేతువాదములో మనకెల్ల
ముందుగ మన మతములు పటుగెత్తుచున్న
నము తిట్లు, కొట్లు, ఛలకపటాదుల తోడ
యును. ఇది పాపకార్యమని యనుమానిం
తప్పు. చూడుడు! ॥ప్రాతరారభ్యసాయాంతం
దిప్రాతరం తతః। యత్కరోమి జగన్నాథ తదస్తు

ప్రాజనమ్,, అనగా ప్రాతఃకాలము మొదలు సంధ్యవరకు ను సంధ్యాకాలమునుండి ప్రాతఃకాల పర్యంతము చేసిన దురాచారకర్మములను భగవంతుని పూజగా నుంచునని తాత్పర్యము. (కీర్తనాళిధ్వనులు)

జ్ఞానమును న్యాయమును మోక్షసాధనములని కొందరు తలంతురు, అదియును సరికాదు. ఎట్లన్నను, పామున్నదని మనకు తెలియుటవలన గృహావరణాదు సుఖముగా నిద్రింపజాలము. అట్టి జ్ఞానము లేకున్నను సుఖనిద్ర జేయుదుము, గాన-జ్ఞానము దుఃఖదాయకము, యజ్ఞానము సుఖదాయకమై యున్నది. (ద్రవ్యము బోగొట్టు కొన్నవాడు దుఃఖించు చుండగా దాని నపహరించిన వారు సుఖమనుభవించు చున్నారు, గనుక ముక్తికి అజ్ఞానమును యన్యాయమును సాధనములై యున్నవి. (చప్పట్లు)

బహుజనక్—మతాంతరములలో అంతః కలహము లుండవలయును గాదా? ఉండుటవల్ల మనకు లాభమేమి? కలిగి యుండవలయున్న వైష్ణవులలో వడగల-తెంగలలు, శైవులలో నారాధ్యులు-జంగములు-బలిజగలు-సజ్జనులు, మహమ్మదీయులలో సున్నీలు-షీయాలు-శమ్మాలు, జైనులలో శ్వేతాంబర-దిగంబరులు మొదలగు వారికిగల కలహములను నివారించు మార్గమేమి?

[illegible]

.మారి వ్యాపించినది. మరణము లనేకములైనవి: మరి శవము
లు కుళ్లుచున్నవి. దుర్గంధముతో నిండిపోయినది. ఈ గబ్బు
ను తొలగింప వలయునన్న సాంప్రదాయిక శవములను కా
ల్చివేయ వలయును. అట్లు చేసిన యెడల నక్కలు కుక్క
లగు పురోహితులు లాహారము లేక చావవలసి వచ్చును. నే
నింత దూరము చెప్పినప్పటికిని మీరు తత్వము గ్రహిం
చ లేదుగదా? ఎవడైనను తానొదప్పిదమును దిద్దుకొని యు
భివృద్ధికి రాగోరువాడున్నచో వాని సమ్ముఖమున వానిలో
పములు వెల్లడిచేయుచుగా వాడు బాగుపడుటయను మనము చె
ప్పినందుకు సార్థకమును నగును. అట్లు గాక తప్పుచూపి
న వానిని తిన్నదియని మోదబడువారి ముందర వారిమత
మును వారిని ముఖస్తోత్రములు చేసి యుబ్బించ వలయును.
లేకున్న ప్రమాదములు గలుగును. ,,శఠం ప్రతి శఠంకు
ర్యాత్,, యను వినమా ?

,,బుద్ధిర్యస్య విద్యాస్య సఫలా ఫలప్రదా అబుద్ధివిద్యా
విఫలా విఫలప్రదా। యథా తిషూతా శాస్త్రతురో ౭ పి సంగ
తా గతాః ప్రదేశం వ్యధనాః పురావపి,, అనగా బుద్ధివలన
విద్యయు సఫలమగుచున్నది. బుద్ధిలేని విద్య వ్యర్థమగు
చున్నదని తాత్పర్యము. గొల్లపాలెములో సామవేది సా్వ
మ్ముల వారికి తొతలువేసిన కథను విన్నారుగదా ? విద్యను
న్నయు బుద్ధిలేనివారి గతు లట్టివే యగును.

టిబెట్టు దేశమునందు సంవత్సరమున కొకసారి యు
చ్చటి జగద్గురువులగు గ్రాండ్ లామ నామధారి గురువుయొ
క్క మలమును శిష్యకోటిలో జేరిన వారందరును గురిగింజ
ప్రమాణమంత మహాప్రసాదముగ భావించి తినుచున్నారు
ఈ మలప్రసాద మందరికి లభింపక మిక్కిలి ప్రబలులైన
వారికి మాత్రము లభించును. అప్పటి ప్రబంధము చూ
చితిరా? వారు మనకంటె కొన్నియాకు లెక్కువగ చదివి
యున్నవారుగదా? మన దేశమందు మాంసభక్షణము
కొన్ని సాంప్రదాయములలో గలదు. మాంసము స్త్రీ పురు
ష జాతుల యింద్రియముల వలన నుత్పత్తి యగుచున్నది.
మలజల మిశ్రమమైనది గనుక మాంసము తినువారు మల
మూత్రములు మరియు ముఖ్యముగ నింద్రియములు సయి
తము తిన్నవారగుదురు. ఈ యుభయులును పరస్పరము
మీ మాచారము ఘృణితమని యొకరును మీ యాచారము
నీచమని మరియొకరును నిందించు కొనుచున్నవారు. ఇట్టి
వానిని తొలగింప వలెనన్న మనకు సాధ్యమా? వానిజోలి
మనకేల? వారిట్లుండుట వలననే మనకు లాభమని నేను క
డసారి మీకు చెప్పుచున్నాడను.

దేశమిప్పుడు మత మతాంతరులయొక్క పిడికిలి
లో పడి యున్నది. దానిని ఆర్య సమాజమువారు మత
మతాంతర హస్తపంజరమునుండి వెలికి దీయుటకు ప్రబల

ప్రయత్నములు చేయుచున్నారు. వారి ప్రయత్నములు వ్యర్థములే. ఎందుకనగా "జన్మాంతర సహస్రేషు యాబుద్ధిర్భావితా పురా। తామేవ లభతే జంతు రుపదేశోనిరర్థకః,, యన్నట్లు వీరెంత యుపదేశించినను జన్మాంతర బుద్ధిని తొలగింప జాలరు.

"సమ్మానాద్బ్రాహ్మణో నిత్యం-ఉద్విజేత విషాదివ అమృతమస్యేవ చాకాంక్షేత్-అవమానస్య సర్వదా,, యనునట్లు మనము సన్మానమును విష సమానముగను అవమానమును అమృత తుల్యముగను భావించ వలయును. భర్తృహరి స్వయిత మిదే విధముగ చెప్పియున్నాడు చూడుడు. "చండాలః కిమయం? ద్విజాతిరథవా? శూద్రోథ కిం తాపసః? కిం వా తత్వవివేక పేశలమతిర్యోగీశ్వరః కోపికిం? ఇత్యుత్పన్న వికల్ప జల్పముఖరై రాభాష్యమాణా జనైః నక్రుద్ధాః పథినైవ తుష్టమనసో యాంతి స్వయం యోగినః,, అనగా నెవరేమి తిట్టి దూషించినను మన పనిని మనము చేయ వలయునని తాత్పర్యము. మరియు "ఘటం భిత్వా పటం ఛిత్వా కృత్వా రాసభ రోహణం। యేన కేన ప్రకారేణ ప్రసిద్ధః పురుషో భవేత్,, యనునట్లు సత్యమో-యసత్యమో-పుణ్యమో-పాపమో-దేనిలోనో యొక దానియందు ప్రసిద్ధినివహించ వలయును. "సర్వః సర్వం న జానాతి,, అన్నియు తెలిసినవాడు లేడు. ఏది తెలియునో దానిని యవలం

ఱించవలయును.

మనకు శిష్యులుగ నుండు వారిలో బ్రాహ్మణనామ ధారులు—కనోజియులని, కర్ణాటకులని, కరణీలని, ఖడేల్వా వారని, కాన్యకుబ్జులని, ఓఝూలని, ఔదీచ్యులని, గనోరియా లని, గిన్నారాలని, గుజరాతీలని, గౌడులని, గోదావరీలని, ఘూర్జరులని, ఏకవేది-ద్వివేది-త్రివేది-చతుర్వేదులని, చిత్తౌరియాలని, ఛౌబేలని, తివారీలని, త్రిలింగులని, దా క్షిణేయులని, దాపూదీలని, దుబేలని, ద్రావిడులని, నాగ పురీలని, మహారాష్ట్రీలని, మాళవులని, మైథిలేయులని, యాజ్ఞవల్క్యులని, సనాఢ్యులని, సారస్వతులని, స్మార్తు లని, మాధ్వులని, వైష్ణవులని, వీరిలో-మురికినాడు-వెల్నా డు-కర్ణాడు-బడగనాడు-తెలుగాణ్య-నందవరీక-ప్రథమ శాఖ-కన్నడ-అరవత్తొక్కల-దేశస్థ-పంచరాత్రి-హెబ్బార వైఖానస-వడగల-తెంగల-కేరళులని, కుంభ్యులని, మల యాసులని, మాగధులని, నంబూదులని, మాహేశ్వరులని ఆరాధ్యులని, క్షత్రియ నామధారులలో-ఖత్రీలు-రాజు లు-చంద్రిలు-సింగులు-వందులు-మాగధులు--భాట్లు- భట్రాజులు--రాచవారు--కనివాళ్లు-మూర్ధాభిషిక్తులు- మూలకవారు-పాంధులనియును, వైశ్యులను పేరు ధరించిన వారలలో-కోమటులని-బేరికోమటులని, నేతి వైశ్యులని, నూనెవారని, నగర్తలని, లాలాలని, బనియాలని, జైన

వైశ్యులని, పూర్వయులని ముఖ్యులు గలరు. శూద్రులలో లెక్కకు మీఱియున్నవారు గదా? ఇట్టి నానా తెగలను నాల్గు వర్ణములుగా మాత్రము నిలువబెట్టుటకై యార్య సమాజికులు ప్రయత్నించుచున్నవారు. ఈ విషయమున మన ముపేక్షగా నుండరాదు సుమీ!

సోమశర్మ—అయ్యంగారూ! నా మనవి యొకటి గలదు. మన గృహస్థులు కేవలము శిశువులుగా నుండుటవలన మన కొకప్పుడు హాని సంభవించుట గలదు. ఎటులనగ రా—ఒక గృహస్థుడు శ్రాద్ధము చేయుటకై నన్ను బిలుచుకొనిపోయెను. అగ్నియు సిద్ధమైన తరువాత గృహస్థుని కూర్చుండబెట్టి వానికి „ఆచార్యుడే పలికినట్లు పలుకుచు చేసినట్లు చేయుము,, అని చెప్పి ప్రారంభించి „ఉద్ధరణితో నీళ్లు తీసికొని అరచేతిలో పోసికొనుము,, అని హెచ్చరించితిని. గృహస్థుడును „ఉద్ధరణితో నీళ్లు తీసికొని యరచేతిలో పోసికొనుము,, అని పఠింపసాగెను. అందుకు నేను „అట్లు చేయుమని నేను నీకు చెప్పినాను చేయుము,, అని తెలియ జేసితిని. గృహస్థుడు మరల నదే విధముగ „అట్లు చేయుమని నేను నీకు చెప్పినాను చేయుము,, అని పల్కింపదొడగెను. నేనప్పుడు „చెప్పినట్లు చేయక పాడినదానినేల పాడుచున్నావు?,, యని కోపము చేసితిని. వాడును నాలాగే „చెప్పినట్లు చేయక పాడినదాని నేల పాడుచున్నావు

వృశ్చికమును పట్టించెను. తరువాత నాకు కోపమ్ము వచ్చి పచ్చి మూర్ఖుఁడాయని యొక్క చెంపకాయ సమర్పించితిని. ఇంక సేమున్నది—వాఁ డాలాగే నా చెంపకొక్క మోటుకాయ బదు లర్పించెను. నా కప్పుడు శాంతము స్వర్గము చేరి నందున ధఫ్ధఫ్మని కొన్ని గుద్దులు మర్దించితిని. వాఁడు నాకంటెను బలాధికుఁ డగుటచే నేను కొట్టినన్ని దెబ్బలు బలముగా నావీపున మర్దించి నందున నేను మూర్ఛాక్రాంతుఁడనై పడిపోతిని. వాఁడు నన్ను జూచి యేలాగే పడిపోయి నాఁడు. అంతట వానిభార్య యీ దెబ్బల శాబ్దమున కాశ్చర్య భయభీతయై పైటవచ్చి పొరుగువారిని బిలిచినది. వారు వచ్చి యిదేమని వానిని యడుగ మాటలాడక నన్ను చూపుచుండెను. నే నిల్లు చేరితిని. నా కిప్పుడు శాబ్దమన్న దిగుల్లగుచున్నది. కాన మన గృహస్థులు విద్యాబుద్ధులు గలవారుగా నుండుట సమంజసమని నా యభిప్రాయము.

మహావంచకులు—అయ్యా! మీరు భ్రమించితిరి. తాత్కాలిక కించి ద్దుఃఖప్రదమైన వృశ్చికభీతితో నొకఁడు పలాయనము చేయుచు మహా సర్పముఖమున బడినట్లు మీ యభిప్రాయము చాలా నష్టకరమగును. అట్లు సర్వథా కూడదు. ఈ కించి ద్దుఃఖమునకు గాను సదా పారంపర్యముగా లభించు సుఖమునకు లోపమును గలిగింప నచ్చునా ?

న్నికులితాచార—ఇప్పుడు మతలో కులతర్కము చే
యువారధికమై యున్నారు. ‚‚మాతృవత్పరదారేషు‚‚ అ
నగా పరస్త్రీని తల్లివలె భావించి స్తన్యపానము చేయుట సా
ధ్యమా? మరియు ‚‚పరద్రవ్యాణి లోష్టవత్‚‚ పరద్రవ్య
మును మట్టి పెళ్లవలె పారవేయుటకు వీలగునా? దూడల
కొరకు నిర్మింపబడిన పాలను వానికి లేకుండ జేసి మనుష్యు
లు పశువుల పాలను పిండి త్రాగవచ్చునట! దూడలు గేడ
లు యేమియు లేని ఈతచెట్లలోని కల్లును మనుష్యులు త్రా
గగూడదంట! విష్ణుశ్రాద్ధనిర్ణయము వైష్ణవమతములో లేదం
ట! ఇప్పుడెక్కడ చూచిన బ్రహ్మద్వేషమును, కులతర్క
మును ప్రబలమై యున్నది. వీటికి మూలాధారముగ కొన్ని
ప్రమాణములు గలవు. వాని నేవిధముచేతనైన నిర్మూల
ము చేయవలయును. మన యాచకగణాలకు విరోధమై
మనమెడ కుంతాళ్లిగా నుండు కొన్ని శ్లోకములను
వినుండు.

‚‚సువృత్తః శీల సంపన్నః ప్రసన్నాత్మాత్మవిద్బుధః
ప్రాప్యైహ లోకే సన్మానం స బ్రాహ్మణ ఇతి స్మృతః॥ యు
స్య వాఙ్మనసీ స్యాతాం సమ్యక్ప్రణిహితే సదా। తపస్త్యాగశ్చ
సత్యంచ స వై బ్రాహ్మణ ఉచ్యతే॥ అధ్యాపనమధ్యయనం
యజనం యాజనం తథా। దానం ప్రతిగ్రహం చైవ బ్రాహ్మ
ణానామకల్పయత్॥ శమోదమ తపః శౌచం [illegible]

వమేవచ। జ్ఞానం విజ్ఞాన మాస్తిక్యం బ్రాహ్మకర్మస్వభావజం అహింసా నిర్మమత్వంచ దుష్కృత్యస్యచ వర్జనం। రాగ ద్వేష నివృత్తిశ్చ ఏతద్బ్రాహ్మణలక్షణం॥ క్షమాదమా, దమోదానంసత్యం శౌచం స్మృతి ఘృణా। విద్యా విజ్ఞాన మాస్తిక్యమేతత్ బ్రాహ్మణలక్షణం॥ పారగం సర్వవేదానాం సర్వ సద్గుణభూషితం। ముక్తశ్చరతియోధర్మాం స్తమేవ బ్రాహ్మణంవిదుః॥ నిర్మమో నిరహంకారో నిస్సంగో నిష్పరిగ్రహః। రాగద్వేష వినిర్ముక్తస్తందేవ బ్రాహ్మణంవిదుః॥ సత్యం దానం క్షమాశౌచ మానృశంస్యం తపోఘృణా। విద్యంతే యత్ర రాజేంద్ర సబ్రాహ్మణా ఇతిస్మృతః॥ ఋజుస్తపశ్చసంతుష్టః క్షమాహారి జితేంద్రియః। జ్ఞానిర్దాతా దయాంశ్చ బ్రాహ్మణో నవభిర్గుణైః। బ్రహ్మచర్యం జపోహోమః కాలేశుద్ధాల్పభోజనం। అరాగద్వేషలోభశ్చ తపఉక్తం స్వాయంభువా॥ జన్మనాజాయతేశూద్రః సంస్కారాద్విజఉచ్యతే। వేదాభ్యాసాద్భవేద్విప్రో బ్రహ్మవిద్బ్రాహ్మణోభవేత్॥

మున్నగు ప్రమాణముల నుదహరించుచు నైతండి కులకుతర్కము చేయుచున్నాడు. ఇవన్నియు ప్రక్షిప్తములు గనుక వీనిని తొలగించవలయును.

శరి బసవశాస్త్రి—ముఖేమంత్రం హృదిధ్యానం మస్తకే లింగధారణం। శిఖే రుద్రాక్షభస్మా ఇతి బ్రాహ్మ

ణ లక్షణంబు లున్నవని ప్రమాణములుగా నుంచ
వలయును.

శివరామయ్య — ఒక డొక్క పిల్లిని పంజరములో నుం
చుకొని దాని వెల కోటి వరహాలని చెప్పుచుండెను. ఎవ్వరైన
నీ యల్ప జంతువున కింత వెల యెందుకన ఇది నివసించు ప్ర
దేశము చుట్టు నూరుమైళ్లు దూరమందు గల యెలుకలన్న
యు మృతినొందునని బహులు చెప్పుచుండును. దాని కొక
చెవి భిన్నమై కత్తిరింపబడి యుండగా నది చూచి దీనికొ
న చెవి మొండిగా నున్న కారణ మేమని యడుగ "అది ని
ద్రించునప్పు డొక యెలుకవచ్చి కొరికినదని బహులు చెప్పె
ను. ఆ పిల్లిని మన తాతగారు కొని తమ గ్రామమందు
చుకొని యుండిరి. అట్టి వారి సంతతియగు మనయొక్క
తార్కిక శక్తిని వేరుగ వర్ణింప వలసిన యావశ్యకత యేము
న్నది? పాములు తమ పిల్లల రక్షణార్థమై గరుడ పక్షుల
ను కావలియుంచెను మొదలగు కథలు మనకు ప్రమాణ
గ్రంథములుగా నుండుటవలన నే-జడపదార్థములు, చేత
నుడగు జీవుని పాపములను బోగొట్టి మోక్షము నిచ్చునని
మనము నమ్ముచున్నారము. గాయత్రి మంత్రజపము
చేసినచో జన్మ జన్మాంతర పాపములు నశించునను నమ్మ
కముచేత మనము బుద్ధిపూర్వకముగ నెన్నరాని పాతకము
లు చేయుచున్నారము. అయితే నన్యోన్య పరాజేహము బా

ధించుచున్నది. అదేమన—మన నాలుకలకు గాయత్రి
నుచ్చరించుట కధికారమున్నదా లేదా యనునది. మరి
యు మన రాజ్య మెన్నినాళ్లు జరుగును?

కొలది కాలము క్రిందట నొక యూత్యుడు మన రాజధానియగు భూతపురికి వచ్చెను. అతడు పట్టణమంతయు జూచి కొంతదూరమున నిర్మానుష్యముగ విడువబడిన యొక దివ్యభవనమును చూచుటకు వెళ్లవలెననెను. అచ్చటివారు ఆ గృహములో భూతప్రేత పిశాచములు కాపురమున్న వనియు నవి యనేకులను చంపిన వనియు జెప్పిరి. ఆర్యులు పిశాచముల యస్తిత్వము నమ్మరివారు గనుక వాడు వారిమాటలను లక్ష్యపెట్టక నొకరాత్రి యా గృహమం దొంటరిగ నుండెదనని శపథము చేసెను. ఇరుగు పొరుగువారున్ను స్థానిక సేవకులును అట్లు సాహసింప వలదని యెంత జెప్పినను వినక, నిజము తెలియవలయును అథవా ప్రాణములైన విడువ వలయునని నిశ్చయించి తన కత్తిని బాగుగ సానబట్టించి తనయొక్క పదిగుండ్ల పిస్తోలును గుండ్లతో భర్తీచేసి సాయంకాలమైన తోడనే భుజించి ఆ మందిరములోనికి కొన్ని కట్టెలను చేర్చి కత్తిని పిస్తలును తీసికొని వెళ్లి మందిర మధ్యభాగమందు మంటవేసి దాని వెలుతురునందు చదువుచు గూర్చుండెను. ఆ మందిరమునకు గల ద్వారములన్నియు మూసి భద్రపరచెను. ఇట్లుండగా రా—

రాత్రి పండ్రెండు గంటల సమయమున హఠాత్తుగా ద్వారము
తోసివేసినట్లుగా తలుపు శబ్దము వినబడెను. ఆ దిక్కుకేసి
చూడగా నది తనకుతానే తెరవబడెను. ద్వారమున బా
హ్యప్రదేశమం దొక వ్యక్తి బలిష్ఠము పుష్టముగల శరీర
ము గోడను అగ్నివలె మండుచుండు నేత్రములు గోడను రెం
డు హస్తములందును రెండు మండెడు గూడ్లతోడను నిలుచు
కొని లోపలికి చూచుచున్నట్లుగ నగుపడెను. ఈ భయం
కర రూపము రెండు నిమిషములలో మఱుగై పోయెను.
ఆర్యుడు దీనికి జడియలేదు. సావధానుడై నిరీక్షించి యుం
డెను. మరల కొన్ని నిమిషములకు వీని ముందునకు కత్తి
రించిన మానవ బాహువొకటి విసరవేయ బడెను. ఆర్యు
డు నిర్భయముగా దా ని మంటలోవేసి మరేమి జరుగునో
యని గమనించుచుండెను. మొదటివలెనే రెండవ బా
హువు వచ్చి పడెను. దానిని సయితము అతడు మంటలో
వేసెను. మూడవమారు మొండెమును. నాల్గవమారు కా
ళ్లును, ఐదవమారు తలయును పడుచూ వచ్చెను. ఆర్యు
డన్నిటిని మంటలో నాహుతి జేసెను. కడపట నా భయం
కర రూపము లోపల ప్రవేశించెను. వెంటనే యార్యుడు
తన పిస్తలును యా వ్యక్తిపై గురిపెట్టి కాల్చెనుగాని యం
దొక్కటియైనను గుండు వెడలలేదు. అప్పు డార్యుడు
తన పిస్తలు యీలాగు వ్యర్థమైనందు కాశ్చర్యపడుచుం

ధైర్యము గలవాడై మిక్కిలి తేజస్వియైన తన కైస్తిని ధరించి
యా భూతముపై సింహమువలె యాక్రమణముచేసి ఖడ్గ
మును పైకెత్తెను. ఎత్తిన యుత్తరక్షణముననే—సంభ్య
మగు స్వరముతో "దైవసాక్షిగా నరుకకుము ; నేను పి
శాచముగాను ; నీవలె మనుష్యుడను", యని పలికెను. ఆ
ర్యుఁ డంతట "నీవు నిజము చెప్పకున్న నా ఖడ్గమును దిం
పను ; నీ వెవడవు? ఎందుల కిట్లు చేసితివి? నా పిస్తోలు
గుండ్లుగురికుండ నేమి యింద్రజాలము చేసితివి? నా సము
ఖమున బడవేసిన మానవ దేహముయొక్క యంగము లె
క్కడివి?" మున్నగు ప్రశ్నలు వేయగా—వాడు "మే మి
చ్చట కొందరు తప్పు నాణ్యములును తప్పుడు నోట్లును త
యారు చేయుచున్నారము ; ఇచ్చట మనుష్య సంచార
మాగి పోవుటకై యీ పిశాచముల దిగులును వ్యాపింపజే
సితిమి. కొందరి ధైర్యశాలులను వధించితిమి. మీ నౌక
రునకు లంచమిచ్చి మీరు బారుచేసిన గుండ్లను తీసివేయిం
చితిమి. ఈ స్మశానములో క్రొత్తగా పూడ్వబడిన నొక
శవమును దెచ్చి ఖండించి పడవేసితిని. నా కన్నులకును
నా చేతిలోని గుండ్లకును భాస్వరమును (Phosphorus)
బూసితిని. నా మిత్రులందరును బైటనున్న వారు ; వారు
మీకు పరిచయస్తు లగుటచే రాజాలక యున్నవారు", ఇత్యా
దిగా తన సవిస్తార కథయంతయు వివరించి క్షమించుటకు.

ప్రార్థించిరి. ఇట్టి దుష్టకల్పనలు కొన్నినాళ్లు మాత్రమే జరుగునుగాని చిరకాలముండవు. ఆర్య లీలాగుణ ద్వేషశోధనలను జేయుచున్నవారు. మన యాలోచన లన్నియు నేల పాలగునని నాకు దోచుచున్నది. అల్పకాలము జరిగినను పాపభూయిష్టమైన యీ జీవనము మనుష్యమాత్రులకు యోగ్యమ్ము గానేరదు. ఇది నరకహేతువుగాన మీ తీర్మానముల నే నామోదింప జాలను.

మాధవదాసులు—ఎవరి యామోదములు నక్కర లేదు. ఇట్టి రంధ్రాన్వేషకుల వలననేమి గావలసియున్నది? అందరును వినండి!

పాట.

కులజాతి ఛలముల కలహము మెండాయె నింకే మింకేమి
ఇలసోదరత్వము కలలోన లేదాయె నింకే మింకేమి
సత్యము శూన్యమై మిథ్య ప్రబలమాయె నింకే మింకేమి
నిత్యము హత్యలు నిండియు మెండాయె నింకే మింకేమి. 1
నీతియు న్యాయము నిర్మూలమైపోయె నింకే మింకేమి
ప్రీతియు కరుణయు ప్రచ్ఛన్నమైపోయె నింకే మింకేమి. 2
కంటకగుణములు కదలక నిలిచెను ఇంకే మింకేమి
గంటలు గుళ్లలో గణగణ వాగెను ఇంకే మింకేమి. 3
దేవుడు శిలయయ్యె శిలదేవుడయ్యెను యింకే మింకేమి
భావంబు లెల్లను భేదంబులాయెను యింకే మింకేమి. 4

సచ్చిదానందుని మఱచిరి లోకులు యింకే మింకేమి
తుచ్ఛకార్యములెల్ల మోక్షసాధనలాయె నింకే మింకేమి. 5
హింసలు జేయుచు మాంసము దినుచుండి రింకే మింకేమి
సంసారమెల్లను ధ్వంసమై పోయెను యింకే మింకేమి, 6
వాదముల్ భేదముల్ ఖేదముల్ బలమాయెనింకేమింకేమి
వేదధర్మంబులు బూదిలో గలసెను ఇంకే మింకేమి. 7
జ్ఞానము లేనట్టి మానవులు ప్రబలిరి యింకే మింకేమి
నేనే బ్రహ్మనని వాదింప దొడగిరి యింకే మింకేమి, 8
చెట్లకు గట్లకు జేసిరి పెండ్లిండ్లు యింకే మింకేమి
భ్రష్టులై తాముండి ముట్టరాదందురు యింకే మింకేమి. 9
శిలలకు తలలను బలిజేయు చున్నారు యింకే మింకేమి
పలుజాతిమతములు ప్రబలమై వెలసెను యింకే మింకేమి 10
దుష్టులు దొంగలు శిష్టులై పోయిరి యింకే మింకేమి
పుట్టుక తోడనె శ్రేష్ఠులై నిల్చిరి యింకే మింకేమి. 11
తంత్రి వాక్యములెల్ల మంత్రము లయ్యెను యింకే మింకేమి
యంత్రములవలె స్వాతంత్ర్యరహితులైరి యింకే మింకేమి, 12
ఒడిగుడ్డ లెల్లను మడుగులై పోయెను యింకే మింకేమి
దడలు బెంచుట మోక్ష ప్రదమై నిలిచెను యింకే మింకేమి. 13
కల్లె చల్లయ్యెను క్రొవ్వె ఘృతమయ్యెను యింకే మింకేమి
ఎల్లశాకాదులు కొల్లమాంసములాయె నింకే మింకేమి 14
అంగము లంటిన సన్మోక్ష మందురు యింకే మింకేమి

దొంగిలించుటకు దోషము లెంచరు యిం— ౧౫
జలము తాగినవాని జాతి చెడెనందురు యిం—
ఛల కపటాదులు సన్మార్గమందురు యిం— 16
కులసతుల పెండ్లాడ కులహీనులందురు యిం—
కులటల గూడిన కడుసంతోషింతురు యిం— 17
కడులేత బాలికల్ గృహిణులై వెలసిరి యిం—
పడుచువారల పెండ్లి పరిహాస మాయెను యిం— 18
ఉత్తమ స్త్రీపురుషులు తోత్రులై నిల్చిరి యిం—
గుత్తలంజెలు గృహ వేత్తదేవతలైరి యిం— 19
బూది నామాక్షతల్ సాధనంబులాయె నిం—
సాధుత్వ శమదమ సత్యములుడుగంటె నిం— 20
పుడమిలో జీవుల కుపకారములుపోయె నిం—
జడవిగ్రహములకు జూపుట ఘనమాయె నిం— 21
భక్తియు సుగుణముల్ పరము నాశనమాయె నిం—
ముక్తికి మాధ్యము మూలకారణమాయె నిం— 22
రోగ రాగము లెల్ల త్యాగ వైరాగ్యము లిం—
భోగంబు లెల్లను యోగంబు లాయెను యిం— 23
పరమ పాతకు లిపుడు గురువులై నిల్చిరి యిం—
దరిచేసి లంజెలు వరనారీమణులైరి యిం— 24
నీళ్లు పాతకముల నిర్మూలముగ జేసె నిం—
తోళ్లపై గూర్చుండి వెళ్లిరి స్వర్గమునకు యిం— ౨౫

శిక్షపు పాళ్ళలో మోక్షము లమ్మిరి యిం—
శిక్షర మెఱుఁగని యయ్యలు ప్రబలిరి యిం— 26
దురిత పుంజంబులు స్థిరముగ నిలిచెను యిం—
ధర శిరోపల ఆర్య ధర్మము లడుగంటె నింకే మింకేమి. 27

—ఓమ్ శాంతి శ్శాంతి శ్శాంతిః—